క్లుప్తంగా

మంత్రి పెద్దిరెడ్డికి రాజ్యాంగం అందజేత



మంత్రి పెద్దిరెడ్డికి భారత రాజ్యాంగం అందజేస్తున్న వైఎస్ఆర్ సీపీ నేతలు

తిరుపతి కల్చరల్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆదివారం వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు, సీనియర్ నేత ఎం.రాజేష్ భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందజేశారు.

బస్టాండ్‌లో ట్రాఫిక్ కష్టాలు

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో రాత్రి సమయంలో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. బస్టాండ్ నుంచి బస్సు బయటకు రావడానికి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. కొందరు ఆర్టీసీ సర్వీసులను అడ్డదిడ్డంగా పెట్టేస్తున్నారు. దీంతో ఇక్కట్లు తలెత్తుతున్నాయి. ట్రాఫిక్ మేనేజర్ల పర్యవేక్షణ కొరవడడంతోనే ఇబ్బందులు వస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు సమస్యను గుర్తించాలని పలువురు ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అత్యవసరంగా వెళ్లాల్సిన వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని సూచనలు చేస్తున్నారు.

యమునకు కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్



ఆర్.యమున

పాకాల: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పాకాల మండలం మణిపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్.యమున డాక్టరేట్ పొందారు. ఆదివారం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ డాక్టర్ జీవనజ్యోతి మాట్లాడుతూ హెచ్ఓడీ ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో యమున కంప్యూటర్ సైన్స్‌లో డిజైన్ టాస్క్ షెడ్యూలింగ్ వర్సెస్ హాఫ్ లోడింగ్ మెథడ్స్ ఇన్ మల్టీకోడ్ ఎన్విరాన్మెంట్స్ యూసింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారని తెలిపారు.

కందుకూరు సభను విజయవంతం చేద్దాం

తిరుపతి కల్చరల్: ప్రకాశం జిల్లా కందుకూరులో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగే సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్ పిలుపు నిచ్చారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి వెయ్యి మంది వెనుకబడిన తరగతులకు చెందిన వారు కందుకూరు సభకు హాజరై తమ సత్తా చాటనున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన రామ్‌కుమార్ నాడార్‌కు ఆయన నియామక పత్రం అందజేశారు. సోమశేఖర్ ఆచారి, మధు మార్గాచారి, వాసుకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 175 మందికి వైద్య సేవలు

పాకాల: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ద్వారా 175 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి కీర్తి న్యూరో ఆస్పత్రి వారి సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. న్యూరాలజీకి సంబంధించి 80 మంది వైద్య సేవలు పొందారు. దామలచెరువు మంజునాథ క్లినిక్‌కి చెందిన డాక్టర్ జయచంద్ర ఈ శిబిరానికి కావలసిన సహాయ సహకారాలను అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు విజయ్‌బాబు, కార్యదర్శి జగదీశ్వరి, కోశాధికారి నాగేంద్ర, సభ్యులు కృష్ణమూర్తి, మోహన్‌రెడ్డి, ఆర్‌వి.ప్రసాద్, మస్తాన్, కుప్పుస్వామినాయుడు, దొరస్వామినాయుడు, తులసీరామన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను నాయకులు వధూవరులకు అందజేశారు. ఆదివారం మండల పరిధిలోని గంగుడుపల్లికి చెందిన వినోద్‌కుమార్ రెడ్డి, దీప, అదే విధంగా శశి, జయప్రకాష్ రెడ్డికి వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా తొండవాడ డివిజన్ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు పసల నాగరాజు ఆధ్వర్యంలో ఆయన నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, పట్టువస్త్రాలు, శ్రీవారి లడ్డూ-వడ, అమ్మవారి పసుపు-కుంకుమ, వెండి మెట్టెలతో కూడిన కానుకను అందజేశారు. గురుమూర్తి యాదవ్, రూపసుందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బండి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



వధువు కుటుంబ సభ్యులకు పెళ్లికానుకను అందిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న రాయలసీమ రంగస్థలి ప్రతినిధులు,



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న టీటీడీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు,



ఎస్వీయూ లా విభాగం ఆధ్వర్యంలో...,



వ్యవసాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం,



అంబేడ్కర్‌కు అర్బన్ రెవెన్యూ ఉద్యోగుల నివాళి

ప్రపంచ మేధావి అంబేడ్కర్

- ఉద్యమకారులకు కరదీపిక బీఆర్ అంబేడ్కర్
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: ప్రపంచంలోనే అత్యంత మేధావిగా కీర్తించబడిన మహానుభావుడు, మహాపురుషుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన పీడిత వర్గాల కోసం ప్రపంచ వ్యాప్తంగా పోరాడే వారందరికీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓ కరదీపిక అని తెలిపారు. అంబేడ్కర్ జీవితమంటేనే ప్రపంచంలో అత్యధిక శాతం దోపిడీదారుల గుండెల్లో దడ పుడుతుందన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగం నేతలు తలారి రాజేంద్ర, నల్లానిబాబు, తాళ్లూరిప్రసాద్‌తోపాటు భరణియాదవ్ పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అనంతరం రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునికృష్ణ యాదవ్, సుబ్రమణ్యం యాదవ్,రెడ్డి బాబు, రుతిక రోషన్ రెడ్డి, దీపక్ యాదవ్ పాల్గొన్నారు. టీటీడీ వెల్ఫేర్ అసోసియేషన్ మునిరామిరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘం నేతలు పరమశివన్ ఆధ్వర్యంలో దళిత నేతలు అంబేడ్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎస్వీయూలో...

తిరుపతి సిటీ: ఎస్వీయూ లా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మనాభం, వైస్ ప్రిన్సిపల్ శ్యామ్ మోహన్ డేవిడ్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రసంగించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లా విభాగం అధ్యాపకులు అంజన్ సింగ్, భవ్య, నిర్మల, విజయ, శ్రీలక్ష్మీ, విద్యార్థులు సుందర్, పవన్, శ్రేష్ఠ, శ్రీనివాస్, మహీంద్రా, నరహరి తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో...

పద్మావతి మహిళా వర్సిటీ న్యాయశాఖ, సెట్విన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి అన్వర్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. వర్సిటీ వీసీ భారతి, సెట్విన్ అధికారి మురళీకృష్ణ, వర్సిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో...

వ్యవసాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం చాలా విశిష్టమైందని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.

అంబేడ్కర్ లా కాలేజీలో...

తిరుపతి సిటీ: డాక్టర్ అంబేడ్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో ఆదివారం 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఆర్.తిప్పారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఎస్వీ.పుల్లారెడ్డి, డాక్టర్ ఆనం సుబ్రహ్మణ్యంతో కలసి ప్రసంగించారు. రాజ్యాంగంపై నిర్వహించిన క్విజ్, వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.అశ్విని, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

పాకాల: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వైఎస్ఆర్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ లోకనాథం, సర్పంచ్ కస్తూరి, ప్రకాష్‌రెడ్డి, డాక్టర్ శివప్రసాద్, కపిలేశ్వర్‌రెడ్డి, రమేష్, మురళి, నిత్యానందం పాల్గొన్నారు.

విద్యా వనరుల కేంద్రంలో...

విద్యా వనరుల కేంద్రంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా కల్పించబడుతున్న విద్యా, ఉద్యోగం, రక్షణ వంటి ఉపయోగాలను వివరించారు.

ఆదాయపు పన్ను కార్యాలయంలో..

తిరుపతి అర్బన్: నగరంలోని కేటీ రోడ్డు ఆదాయపు పన్ను కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేపట్టిన పలు సంస్కరణలను గుర్తు చేసుకున్నారు. తిరుపతి ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ దుర్గేష్ సామ్రాట్, హైదరాబాద్ ఆదాయపు పన్ను కమిషనర్ మల్లికార్జున్, తిరుపతి జాయింట్ కమిషనర్ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో...

తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెవెన్యూ అధికారులు నివాళులర్పించారు. వీఆర్వోల సంఘం తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగల్రాయులు నేతృత్వంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్, ఆర్ఐ జానీ బాషా, టైపిస్ట్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం

తిరుపతి రూరల్: నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్పీడీసీఎల్ టెక్నికల్, హెచ్ఆర్డీ డైరెక్టర్ సుబ్బరాజు పేర్కొన్నారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. సమాజంలో ప్రజలందరికీ సమానంగా సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధికి అవకాశాన్ని కల్పించారన్నారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు లక్ష్మీనరసయ్య, దర్భజ్ఞాని, గురవయ్య, రమణాదేవి, అయూబ్‌ఖాన్, సీజీఆర్ఎఫ్ చైర్మన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామ్, సుబ్రమణ్యం, శంకరయ్య, కార్తీక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను పాటించాలి

తిరుపతి తుడా: భారతీయ పౌరులు రాజ్యాంగ విలువలను ఆచరించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత కోరారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేతృత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం వలన అందరికి సమానత్వం ఉండాలనే లక్ష్యం నెరవేరుతోందన్నారు. ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, రెవెన్యూ అధికారి కేఎల్ వర్మ, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, డీఈలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

తిరుపతి సిటీ: శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం వర్సిటీ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక్ వర్సిటీ ఆవరణలో అధికారులు విద్యార్థులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య రాణీ సదాశివమూర్తి మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరూ రాజ్యాంగాన్ని తప్పక పాటించాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఏవీ రాధేశ్యామ్, అకడమిక్ డీన్ గోలి సుబ్రహ్మణ్య శర్మ, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కెహెచ్ రాజేష్ కుమార్, డాక్టర్ భరత్ శేఖరాచార్యులు, డాక్టర్ నీలకంఠశర్మ, పీఆర్ఓ డాక్టర్ టీ బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

చంద్రగిరి: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో, స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీఓ బాలాజీ నాయక్, ఏఓ రవి చంద్ర పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ హరిత, అధికారులు,



పూలమాల వేస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు,



తిరుపతి వేదిక్ వర్సిటీలో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు, సిబ్బంది



చంద్రగిరి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ

సీఎంకు సాదర స్వాగతం





తిరుపతి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి





స్వాగతం పలుకుతున్న తిరుపతి మేయర్ శిరీష, మున్సిపల్ కమిషనర్ హరిత

గంగమ్మ సేవలో టీటీడీ చైర్మన్ భూమన



గంగమ్మ ఆలయ నిర్మాణాలను జీయర్ స్వాములకు వివరిస్తున్న టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: జబ్బార్ లేఔట్‌లో నూతనంగా నిర్మించిన భూపిరాట్టి మార్గంగా నామకరణం చేసిన రోడ్డు ప్రారంభం అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆదివారం శ్రీతాతయ్యగుంట గంగమ్మను దర్శించుకున్నారు. ఈ రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వాములు గంగమ్మ ఆలయం గేట్ వద్దకు చేరుకుని గంగమ్మ తల్లికి మొక్కుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో టీటీడీ చైర్మన్, ఆలయ చైర్మన్, అర్చకులు అందించిన పూర్ణకుంభాన్ని పెద్దజీయర్, చిన్నజీయర్ స్వాములు తమ హస్తాలతో తాకి అమ్మవారిని మనస్ఫూర్తిగా తలంచారు.

పారిశుధ్య బాధ్యతలు టీటీడీ తీసుకోవాలని పూజలు



గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి

తిరుపతి కల్చరల్: తిరుపతిలోని టీటీడీ ఆస్తుల ప్రాంతాలకు యాత్రికులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో పారిశుధ్యం బాధ్యత టీటీడీ తీసుకునేలా అమ్మవారి అనుగ్రహం కోరుతూ డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి ఆదివారం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారికి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతిని పరిశుభ్ర నగరంగా మార్చేందుకు తీసుకున్న నిర్ణయమని, ఇందులో టీటీడీని భాగస్వామ్యం చేశామని విజ్ఞప్తి చేశారు. అయితే తిరుపతి అభివృద్ధికై టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకుంటున్న వారికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించారు. గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపి యాదవ్ పాల్గొన్నారు.

అట్టడగు వర్గాల కోసమే వికసిత్ భారత్



గ్యాస్ కనెక్షన్‌ను అందజేస్తున్న ఈవోపీఆర్‌డీ

భాకరాపేట: అట్టడగు వర్గాల లబ్ధి కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్రను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని చిన్నగొట్టిగల్లు మండల ఈవోపీఆర్‌డీ సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భాకరాపేట పంచాయతీలో గ్రామ సర్పంచ్ సాకిరి భూపాల్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన వారికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, దుర్గామల్లీశ్వరి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు రమేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండ శిఖరంపై దర్శనమిచ్చిన కార్తీక దీపం



కార్తీక దీపం వెలిగిస్తున్న ప్రతాప్ స్వామీజీ



గాండ్ల కులస్తుల ఆధ్వర్యంలో దీపానికి పూజలు

తిరుపతి కల్చరల్: తిరుపతిలోని గాండ్ల కులస్తులు పూర్వీకుల నుంచి కపిలతీర్థం కొండ శిఖరంపై దీపం వెలిగించడం ఆనవాయితీ. ఆదివారం సాయంత్రం 6 గంటలకు గాండ్ల కులస్తులు కార్తీక దీపాన్ని వెలిగించారు. పాతలపాటి శేఖర్, ప్రసాద్, బండారు శ్రీనివాసులు, సాకం ప్రభాకర్,దాము, కోదండం, మద్దూరు గిరి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం

రామచంద్రాపురం: ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ యోగుల పర్వతంపై వైభవంగా కార్తీక దీపాన్ని వెలిగించారు.

అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజాగ్రహం తప్పదు







సమావేశంలో మాట్లాడుతున్న కట్టా గోపియాదవ్, మాట్లాడుతున్న ఆర్‌పీఐ అధ్యక్షుడు పి.అంజయ్య, మాట్లాడుతున్న కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు

తిరుపతి కల్చరల్: తిరుపతిలో పారిశుధ్యం మెరుగు కోసం టీటీడీ నిధులు కేటాయింపు ప్రయత్నాన్ని బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని, తీరు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు పి.అంజయ్య హెచ్చరించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల ఖర్చుతో దేశ వ్యాప్తంగా కల్యాణ మండపాలకు టీటీడీ వెచ్చిస్తున్నప్పుడు తిరుపతి ప్రజలు, యాత్రికుల ఆరోగ్యం కోసం నిధులు ఖర్చు చేయడం భావ్యం కాదా అన్ని ప్రశ్నించారు. సమావేశంలో ఆర్‌పీఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకుడు భానుప్రకాష్‌రెడ్డి

తప్పుడు ప్రచారం చేస్తూ నగరాభివృద్ధికి బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి నిరోధకుడిగా వ్యవహరిస్తున్నారని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్, వైఎస్ఆర్ సీపీ నేత కట్టా గోపియాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తిరుపతి అభివృద్ధిని కార్పొరేషన్ నిధులుతో చేపడుతుంటే టీటీడీ నిధులు తిరుపతిలో ఏరులై పారుతున్నాయని భానుప్రకాష్ రెడ్డి చెప్పడం దుర్మార్గమన్నారు. తిరుపతిలో జీవిస్తూ నగర చరిత్ర ఎరిగిన ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆధ్యాత్మిక నగరాన్ని ఆరోగ్యకర నగరంగా రూపొందించేందుకు, అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కేవలం తన స్వార్థ రాజకీయ ఉనికి కోసం ప్రతి అభివృద్ధిని అడ్డుకుంటూ బీజేపీ నేత భాను ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్‌సీపీ నేతలు నరసింహాచారి, మద్దం శేఖర్, ధనశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, బాలసుబ్రమణ్యం, బాలాజీ, కృష్ణ చైతన్య యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం మానుకో...

పారిశుధ్యం మెరుగు కోసం టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టే రాజకీయ వక్ర బుద్ధిని బీజేపీ నేత మానుకోవాలని, లేని పక్షంలో ప్రజాగుణపాఠం తప్పదని వైఎస్ఆర్ సీపీ నేత, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు హితవు పలికారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పారిశుధ్యం మెరుగు కోసం టీటీడీ ఒక శాతం నిధులు కేటాయింపునకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. వాస్తవాలు గ్రహించక రాజకీయ ఉనికోసం బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి రాద్ధాంతరం చేయడం భావ్యం కాదన్నారు. వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఏఆర్.అజయ్‌కుమార్ మాట్లాడుతూ నగర అభివృద్ధిపై టీటీడీ నిర్ణయాన్ని యావత్ ప్రజానీకం హర్షిస్తుంటే బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. సమావేశంలో టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నేతలు పసుపులేటి సురేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తుడా నిధులతో రోడ్డు సమస్య పరిష్కారం

– చొరవ చూపిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



బీటీ రోడ్డుకు భూమిపూజ

చంద్రగిరి: 30 సంవత్సరాలుగా రోడ్డు లేక తీవ్ర అవస్థలు పడుతున్న దళితుల శాశ్వత సమస్యకు మార్గం సుగమం అయ్యింది. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవతో ఆదివారం స్థానిక సర్పంచ్ ఫాజిలా ఆధ్వర్యంలో బీటీరోడ్డు పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఏజీ పల్లి హరిజనవాడ నుంచి పులిత్తివారిపల్లి ప్రధాన రహదారి వరకు సుమారు 1.7 కిలోమీటర్ల దూరాన్ని చేరుకోవడానికి దళితులు 36 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడున్నారన్నారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి, మొదటి విడతలో రూ.33 లక్షలతో పనులు ప్రారంభించారని తెలిపారు. నాగరాజు, మునిశేఖర్, బాలాజీ, ఆనంద్, అంజద్, అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.